# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ సంపుటి: 18 సంచిక: 144 ఆదివారం, 06 ఏప్రిల్2024 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ..

### వక్ఫ్ బోర్డు బిల్లుపై పార్లమెంటులో చర్చ

రాహుల్ గాంధీ వెన్నుచూపారన్న కవిత

రాహుల్ గాంధీ

ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

సోనియా గాంధీ

పార్లమెంట్‌కే రాలేదని విమర్శ



2

## హైదరాబాద్‌లో జోరుగా డ్రగ్స్ వ్యాపారం..

ముంబై సాఫ్ట్ వేర్ కంపెనీల పని చేసిన తేజస్

అక్కడకే డ్రగ్స్ తీసుకోవడం అలవాటు

తేజస్ కట్టాకు అమెరికా పౌరసత్వం

తాజాగా హైదరాబాద్‌లో డ్రగ్స్ అమ్మకం

పక్కా సమాచారంతో పట్టుకున్న పోలీసులు



2



2

## అదే సరైన జడ్జిమెంట్

నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం

పిల్లలకు విషం పెట్టి చంపి

తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది

పిల్లలు చనిపోయారని చెప్తే..

నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు

కాంగ్రెస్ ఎంత చెప్పినా

## అవి మోడీ బియ్యమే

దళితులపై కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని చాటుతోంది

ప్రధాని మోడీ బియ్యం పంపిణీకి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు

మోడీ బియ్యం కోసం ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి వచ్చింది

కాస్త విజ్ఞతతో వ్యవహరించాలి :కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్




2

## కేటీఆర్ మాటలపై క్యాడర్ చర్చలు..?

బీఆర్ఎస్ హామీల వెనుక రాజకీయ వ్యూహం

హెచ్‌సీయూ భూములపై కేటీఆర్ దృష్టి

తెర పైకి తెలంగాణ తల్లి విగ్రహం, లగచర్ల భూముల అంశం




2



మార్చి 2026 నాటికి దేశంలో

### మావోయిస్టులు లేకుండా చేస్తాం..

మావోయిస్టులు లొంగిపోవాలని సూచన

2

## "2000 ఎకరాల్లో ఎకో పార్క్"..

కంచ గచ్చిబౌలి భూములపై మంత్రులు కీలక ప్రతిపాదన..

అతి పెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేయాలని సూచన

400 ఎకరాలతో పాటు మరో 1600 సేకరించాలని సూచన

2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్

రాజీవ్ పార్క్‌గా పేరు పెట్టాలని ప్రతిపాదన




2




"వక్ఫ్ బిల్లు"ను ఛాలెంజ్ చేస్తూ

## సుప్రీంకోర్టుకు ఆప్ ఎమ్మెల్యే..

- వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్..
- సుప్రీంని ఆశ్రయించిన ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్..
- ఇప్పటికే అసదుద్దీన్ ఓవైసీతో, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిటిషన్లు..

2

### కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మజ్లిస్‌కు బానిసలు..

## ఇదే నిదర్శనం!

హైదరాబాద్ ను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది

హైద్రాబాద్ ను మజ్లిస్ పార్టీ కి అప్పగించారు

మజ్లిస్ పార్టీ కి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

2



ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు

### మరో ముందడుగు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవకు సానుకూల ఫలితం
- వాయుసేన, పౌర విమానయాన సేవలకు పచ్చజెండా
- ప్రధాని, రక్షణమంత్రికి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు

కోడ్ వర్డ్స్, సీక్రెట్ గ్రూప్స్..

బెట్టింగ్ మాఫియా

## కొత్త ప్లాన్

- వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కోడ్ లాంగ్వేజ్‌లో బెట్టింగ్ మాఫియా
- పోలీసుల నిఘా, స్పెషల్ టీంల ఏర్పాట్లతోనూ బెట్టింగ్ ఆగడం లేదు



2

# కేటీఆర్ మాటలపై క్యాడర్ చర్చలు..?

- బీఆర్ఎస్ హామీల వెనుక రాజకీయ వ్యూహం
- హెచ్సీయూ భూములపై కేటీఆర్ దృష్టి
- తెరపైకి తెలంగాణ తల్లి విగ్రహం, లగచర్ల భూముల అంశం

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

ఎన్నికలకు ఇంకా చాలా కాలం ఉంది. ఎన్నికల్లో గెలుస్తామో లేదో కూడా తెలియదు. కానీ ప్రతిపక్షంలో ఉన్న ఈ పార్టీ హామీల మీద హామీలు గుప్పిస్తుంది. అధికారంలోకి వస్తే తాము ఇది చేస్తాం అది చేస్తామంటూ చెబుతోంది. ఇలా హామీలు ఇవ్వడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయా లేదా క్యాడర్లో కాన్ఫిడెన్స్ కోసమే ఈ హామీలు ఇస్తున్నారా...?

పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి జనాల సమస్యలను ఏకరవు పెడుతూ పబ్లిక్ లోకి వెళ్తుంది.. జనాల సమస్యలను ఏకరువు పెడుతూనే పార్టీని కూడా బలోపేతం చేసే దిశగా వెళుతుంది బి ఆర్ ఎస్. అందుకోసమే పార్టీ క్యాడర్ కు కాన్ఫిడెన్స్ ఇచ్చే మాటలు చెబుతున్నారు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అవకాశం వచ్చినప్పుడల్లా వచ్చే ఎన్నికల తర్వాత చేయబోయే పనుల గురించి బల్ల గుద్ది చెప్తున్నారు. హామీల రూపంలో కాకుండా ఆర్డర్ రూపంలోనే చెప్పేస్తున్నారు కేటీఆర్. పార్టీ మీటింగ్ లైనా మీడియా సమావేశాలైన నిరసన కార్యక్రమాల్లో అయినా కేటీఆర్ ఇప్పుడు కాన్ఫిడెంట్ గా కొన్ని మాటలు చెబుతున్నారు. ఆయన చెప్పే మాటలన్నీ ఇప్పుడు కేడర్ లో ఇటు జనాల్లో చర్చనీయాంశ అంశాలుగా మారాయి.

ప్రధానంగా ఇప్పుడు చర్చ జరుగుతున్న hcu భూముల విషయంలో కేటీఆర్ గురువారం జరిగిన మీడియా సమక్షంలో ఓ మాట చెప్పారు. hcu భూములు సంబంధించి కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని ఆ విషయం తను ఇప్పుడు చెబుతున్నానంటూ ప్రకటించారు. తాము అధికారంలోకి రాగానే ఆ 400 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటామని అది పబ్లిక్ కి ఉపయోగపడే విధంగా ఎకో పార్క్ చేస్తామని ప్రకటించారు కేటీఆర్. అంతటితో ఆగకుండా ఈ భూముల వేలంలో ఎవరు కూడా పాల్గొన కూడదు అంటూ హెచ్చరించారు. ఎవరైనా భూముల వేలంలో పాల్గొని ఆ భూమి దక్కించుకున్న సరే..తమ అధికారంలోకి రాగానే అది లాక్కుంటామని కుండబద్దలు కొట్టారు కేటీఆర్. ఇది మాత్రమే కాకుండా గతంలో లగచర్ల భూముల విషయంలో కూడా భూసేకరణ రద్దు చేస్తామని తమ అధికారంలోకి రాగానే వెంటనే ఆ పని చేస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే అంశం సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుచేసిన అంశంపై కూడా కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాము అధికారంలోకి రాగానే ఇప్పుడు పెట్టిన ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తామని చెప్పారు కేటీఆర్. సచివాలయం ముందున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్ కి పంపిస్తాం అంటూ కూడా కేటీఆర్ చెప్పారు.

ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కూడా దాటలేదు. ప్రతిపక్షంగా గట్టి పాత్ర కూడా బీఆర్ఎస్ పోషించట్లేదని ఒకవైపు విమర్శలు వస్తుంటే మరోవైపు వచ్చేది తమ ప్రభుత్వమే అని.. ఆ ప్రభుత్వంలో ఈ నిర్ణయాలు తీసుకోబోతున్నామంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా చర్చ జరుగుతుంది. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు బీఆర్ఎస్ చేయలేదు. ఇప్పుడు అధికారంలోకి వస్తే చేస్తామని ఎందుకు చెబుతున్నారు అంటూ రాజకీయ విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ క్యాడర్లో ఉత్సాహం లేపేందుకు కేటీఆర్ మాట్లాడుతున్నారేమో అనుకుంటున్నారు విశ్లేషకులు.

## "వక్ఫ్ బిల్లు"ను ఛాలెంజ్ చేస్తూ
# సుప్రీంకోర్టుకు ఆప్ ఎమ్మెల్యే..

- వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్..
- సుప్రీంని ఆశ్రయించిన ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్..
- ఇప్పటికే అసదుద్దీన్ ఓవైసీతో, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిటిషన్లు..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన చారిత్రాత్మక "వక్ఫ్ సవరణ బిల్లు2025"ని పార్లమెంట్ ఆమోదించింది. రాష్ట్రపతి సంతకంతో బిల్లు చట్టంగా మారబోతోంది. పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే పార్టీలు బిల్లుకు మద్దతు పలికాయి. కాంగ్రెస్, ఎస్పీ, ఆప్, ఎంఐఎం, టీఎంసీ వంటి ఇండీ కూటమి పార్టీలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశాయి. ఎన్డీయే ప్రభుత్వానికి సంఖ్యా బలం ఉండటంతో బిల్లు సులభంగానే పాస్ అయింది.

ఇదిలా ఉంటే, ప్రస్తుతం వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అవుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపీ మొహమ్మద్ జావెద్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా, ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్ కూడా వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు.

అమనతుల్లా ఖాన్ తన పిటిషన్‌లో.. ఈ సవరణలు ముస్లింల మతపరమైన, సాంస్కృతిక స్వయంప్రతిపత్తిని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జోక్యం మైనారిటీలు తమ మతపరమైన, స్వచ్ఛంద సంస్థలను నిర్వహించే హక్కులను దెబ్బతీస్తుందని పిటిషన్‌లో చెప్పారు. అయితే, ఈ చట్టం ముస్లిం మహిళలకు ప్రయోజనం చేకూరుస్తుందని, వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను పెంచుతుందని బీజేపీ చెబుతోంది. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటను సవాల్ చేస్తూ, సమానత్వ హక్కు, మతపరమైన వ్యవహారాల నిర్వహణ, మైనారిటీల హక్కులతో సహా ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తుందని ఆప్ ఎమ్మెల్యే తన వాదనల్ని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# "2000 ఎకరాల్లో ఎకో పార్క్"..

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

కంచ గచ్చిబౌలి భూములపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రుల కీలక ప్రతిపాదన సమర్పించారు.. ఈ వ్యవహారంపై భేటీ అయిన మంత్రులు.. కంచ గచ్చిబౌలి భూముల్లో అతి పెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. బర్డ్ పార్క్, బట్టర్ ఫ్లై గార్డెన్, తాబేళ్ల పార్క్, ఫ్లవర్ గార్డెన్ ఏర్పాటు, లేక్స్ అండ్ రాక్స్ కు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.. ప్రభుత్వ భూమి 400 ఎకరాలతో పాటు మరో 1600 ఎకరాలు సేకరించాలని సూచించారు.. రాజీవ్ పార్క్ గా పేరు పెట్టాలని ప్రతిపాదనలో తెలిపారు.. 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్ ఏర్పాటు చేయాని.. ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా హెచ్ సీయూ 1600 ఎకరాలు కలిపి ఏర్పాటు చేయాలన్నారు... ఈ నిర్మాణం హైదరాబాద్ కే తలమానికంగా మారుతుందన్నారు.

మరోవైపు.. హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై కాంగ్రెస్ నేతల కీలక భేటీ జరగనుంది. ఈ నేపథ్యంలో నేడు ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్ కు రానున్నారు. సాయంత్రం 5 గంటలకు హెచ్‌సీయూ భూముల విషయంలో ప్రభుత్వం నియమించిన మంత్రి వర్గ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో సమావేశం కానున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మీనాక్షి నటరాజన్ గాంధీ భవన్‌లో ఎన్ఎస్‌యూఐ నాయకులతో సమావేశం కానున్నారు. ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారో మరి కొన్ని రోజుల్లో తెలిసే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో జోరుగా డ్రగ్స్ వ్యాపారం..

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

పుట్టింది ఇండియాలో.. పెరిగింది అమెరికాలో.. ప్రస్తుతం బేగంపేట్ లో నివాసం.. ఇండియాకు తిరిగి వచ్చిన అనంతరం ముంబైలో చేసిన ఉద్యోగంతో జోరుగా పరిచయాలు ఏర్పడ్డాయి. అక్కడే డ్రగ్స్ అలవాటు పడ్డాడు. ఇంకేముంది.. డ్రగ్స్ తీసుకునే వ్యక్తి నుంచి డ్రగ్స్ అమ్మకం వ్యక్తిగా ఎదిగాడు. తేజస్ కట్ట (29) అనే వ్యక్తికి అమెరికా పౌరసత్వం ఉంది. ఇండియాలో పుట్టినటువంటి తేజస్ కట్ట వన్ ఇయర్ ఉండగానే తల్లిదండ్రులతో పాటు అమెరికాకు వెళ్లాడు అమెరికాలో పౌరసత్వం కూడా ఉంది. చివరకు ఏమైందో తెలియదు కానీ.. కొడుకు బేగంపేట్ లో తల్లిదండ్రులు మరోచోట నివాసముంటున్న పరిస్థితి.

హైదరాబాద్‌కు రాకంటే ముందు ముందు తేజస్ రెండేళ్ల పాటు ముంబైలో ఉద్యోగం చేశాడు. ముంబైలో ఉద్యోగంతో పాటు అన్ని రకాల డ్రగ్స్ ను అలవాటు చేసుకున్నాడు. ముంబై నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడ రీగాక్స్ అనే కంపెనీలో ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నాడు. తేజస్‌తో పాటు సోహెల్ అహ్మద్ (29) అనే వ్యక్తి కూడా డ్రగ్‌స్‌కు అలవాటు పడ్డాడు. ఇంకేముంది.. ఈ ఇద్దరు వ్యక్తులు కలిసి డ్రగ్స్ అమ్మకానికి దిగారు. ప్రతి 15 రోజులకు ఒకమారు ముంబైకి వెళ్లి ఈ ఇద్దరు చెరస్, ఎల్ ఎస్ డి బ్లాస్ట్, ఓ జి కుష్ లాంటి డ్రగ్స్ ను ముంబై నుంచి తీసుకువచ్చి హైదరాబాద్‌లోని సన్ సిటీ ప్రాంతంలో అమ్మకాలు జరుపుతూ ఉంటారు. ఈ ఇద్దరికి తాజాగా పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# కోడ్ వర్డ్స్, సీక్రెట్ గ్రూప్స్.. బెట్టింగ్ మాఫియా కొత్త ప్లాన్

- ఐపీఎల్ సీజన్‌తో యువతలో బెట్టింగ్ వ్యసనం పెరుగుతోంది
- వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కోడ్ లాంగ్వేజ్‌లో బెట్టింగ్ మాఫియా
- పోలీసుల నిఘా, స్పెషల్ టీంల ఏర్పాట్లతోనూ బెట్టింగ్ ఆగడం లేదు

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

ఐపీఎల్ వచ్చిందంటే చాలు.. 45 రోజులు పాటు యువత బెట్టింగ్ ఆడుతూనే ఉంటారు ..బాల్ ..బాల్.. కి బెట్టింగ్ చేస్తూ డబ్బులు పోగొట్టుకునే వాళ్ళు పోగొట్టుకుంటారు.. వచ్చేవాళ్ళకు వస్తేనే ఉంటాయి ..ఆన్లైన్ బెట్టింగ్లపై నిఘా ఉండడంతో ఇప్పుడు వాట్సాప్ లో టెలిగ్రామ్ లో బెట్టింగ్లో మొదలయ్యాయి.. బెట్టింగ్ మాఫియా చిన్న గ్రూపులను తయారుచేసి ఆ గ్రూపుల ద్వారా బెట్టింగ్ ఆడిస్తుంది ..స్థాయిని బట్టి గ్రూపులు ఏర్పాటు చేసి పెట్టి నిర్వహిస్తది. జాతీయ అంతర్జాతీయ స్థాయి నుంచి గల్లి వరకు బెట్టింగ్ స్వేచ్ఛగా నడుస్తుంది. బెట్టింగ్ మాఫియాని కంట్రోల్ చేసేందుకు అటు పోలీసులు నానా ప్రయత్నాలు చేస్తున్నారు బెట్టింగ్ అనేది లేకుండా చేయాలని ప్లాన్ చేస్తున్నారు కానీ మాఫియా మాత్రం వాట్సాప్ టెలిగ్రామ్ ఇంస్టాగ్రామ్ లో కోడ్ భాషల్లో ఈ బెట్టింగులు నిర్వహిస్తుంది. ఎవరైతే బెట్టింగ్ పాలుపంచుకుంటున్నారో వాళ్లకు డైరెక్టుగా లింకులు వస్తున్నాయి ..అదే మాదిరిగా బెట్టింగ్ ఆడుతున్న వారికి వాట్సప్ గ్రూపులో యాడ్ అయిపోతున్నారు ..టెలిగ్రామ్ లో లెక్కలేనంత లిమిట్స్ లేకపోవడంతో అందులో చాలామంది ఆడ్ అవుతున్నారు ..గుట్టు గా పర్సన్ టు పర్సన్ నడుస్తున్న ఈ బెట్టింగ్ వ్యవహారం చేసేందుకు అధికారులు సైతం తీవ్ర ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.. హాట్ ఫేవరెట్ గా ఉన్న జట్లపైన ఈ డబ్బులు మరీ ఎక్కువగా పెట్టేస్తున్నారు. చాలామంది అప్పులు చేసి మరీ బెట్టింగ్ ఆడుతున్నారు.. బెట్టింగ్ మాఫియాని కట్టడి చేయడానికి అధికారులు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు అయినప్పటికీ కూడా బెట్టింగ్ కంట్రోల్ లోకి రాకపోగా విపరీతమైపోయింది..

జట్టు.. కెప్టెన్ ... ఓవర్ ..సిక్స్ లు ఫోర్లు గ్రౌండ్ ఇలా ఒకటేమిటి క్రికెట్లో ఉన్న అన్నిటి మీద బెట్టింగ్ నడుస్తుంది.. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా జోరుగా సాగుతోంది. జూదం వ్యసనంలా మారి జేబులు ఖాళీ చేస్తోంది. క్రికెట్, ఆటగాళ్లపై అభిమానం హద్దు మీరి యువతలో వ్యసనంగా మారుతోంది. ఆటను చూసి ఆనందించాల్సి పోయి ఏకంగా బెట్టింగ్‌కు పాల్పడుతూ ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. వేలాది రూపాయలు బెట్టింగ్ కాస్తూ కొందరు యువకులు అప్పుల పాలవుతున్నారు. ఈ బెట్టింగ్ వ్యవహారం పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలకూ చేరింది. బెంగళూరు రాయల్ చాలెంజ్, గుజరాత్ టైటాన్స్ జట్లపై పది వేలు పోయినయిరా. ఆర్సీబీ గెలుస్తుందని పది వేలు బెట్టింగ్ పెట్టిన జీటీ గెలిచిందిరా. నా డబ్బులే కాదురా పది మందిమి ఆర్సీబీ గెలుస్తుందని పది వేల చొప్పున బెట్టింగ్ పెటినం. అందరి డబ్బులు పోయినయ్.." ఇదీ ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణ. ఐపీఎల్ బెట్టింగ్ జోరుగా సాగుతుందనడానికి వీరి సంభాషణే ఉదాహరణగా చెప్పొచ్చు. మ్యాచ్‌కు ముందుగానే జట్టు బలాలను అంచనా వేస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. కొందరు అభిమాన కెప్టెన్లపై నమ్మకంతో బెట్టింగ్‌కు దిగుతుండగా.. మరికొందరు జట్టులోని క్రీడాకారులు ఆటతీరుపై బెట్టింగ్‌లు కాస్తున్నట్లు తెలిసింది. ఒక్కోసారి వారి అంచనాలు తారుమారై నష్టపోతున్నట్లు తెలిసింది.




బెట్టింగ్ చెల్లింపులు అన్నీ ఫోన్ పే ద్వారానే సాగుతున్నాయి. బెట్టింగ్‌లో పాల్గొనే వ్యక్తులు మధ్యవర్తికి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తున్నారు. ఏ జట్టు గెలిస్తే ఆ జట్టు తరపున బెట్టింగ్ కాచిన వ్యక్తికి మధ్యవర్తి డబ్బులు చెల్లించే విధంగా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం. అధికారులు స్పందించి బెట్టింగ్‌లకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉంది. లేదంటే మే నెల 25న జరిగే ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ వరకు బెట్టింగ్‌ల జోరు కొనసాగే అవకాశాలున్నాయి.. ఇప్పటికే చాలామంది బెట్టింగ్ యాప్లలో డబుల్ పెట్టి పోగొట్టుకున్నారు.. కొంతమంది యువకులు ఆత్మహత్య చేసుకున్నారు.. కొందరు తీరని ఆర్థిక నష్టాల్లో కోరుకొని పోయారు ..అయితే ఈ బెట్టింగ్ యాప్లు కావచ్చు బెట్టింగ్లకు పాల్పడవద్దని పోలీసులు సూచిస్తున్నారు.. బెట్టింగ్ అంతా కూడా మాయ అని దాని ఉచ్చులో పడవద్దు అని అధికారులు చెప్తున్నారు..

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మజ్లిస్‌కు బానిసలు..

- హైదరాబాద్ ను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది
- హైద్రాబాద్ ను మజ్లిస్ పార్టీ కి అప్పగించారు
- మజ్లిస్ పార్టీ కి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఓటర్లు తమ ఓటును ఆత్మసాక్షిగా వినియోగించాలని కోరారు. మజ్లిస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలు క్షమించరనిదని హెచ్చరించారు. మజ్లిస్ మద్దతు కోసమే బీఆర్ఎస్ పోటీ చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను వేర్వేరుగా చూడాల్సిన అవసరం లేదని, ఇవి రెండు కాదు ఒకటేనని స్పష్టం చేశారు. బీజేపీ నుంచి వెళ్లిపోయిన నేతలకు కూడా విజ్ఞప్తి చేస్తూ బీజేపీకి ఓటు వేయాలని కోరారు. అన్ని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతరం కేంద్ర మంత్రి కిషన్ కుమార్‌రెడ్డి జగ్జీవన్ రామ్ గురించి మాట్లాడారు. "మంచి విద్యావేత్త, మానవతా వాది జగ్జీవన్ రామ్. రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని ఉప ప్రధాని మంత్రి వరకు ఎదిగారు. ఎమర్జెన్సీ లో ఇందిరా గాంధీ కి వ్యతిరేకంగా బయటకు వచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తి గా తీసుకొని అందరికీ హక్కుల కోసం కృషి చేసిన వ్యక్తి. 1977 లో తన పార్టీ నీ జనతా పార్టీ లో విలీనం చేశారు. ఆయనను ప్రధానిగా ప్రకటించి 1980 లో బీజేపీ ఎన్నికలకు వెళ్ళింది... కానీ దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అడ్డుకుంటుంది. ఆయన్ను ప్రధాని కాకుండా అడ్డుకున్నది దుర్మార్గ కాంగ్రెస్ పార్టీ.ఆయన ఆలోచన విధానం తో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే అంకిత భావంతో మోడీ ప్రభుత్వం పని చేస్తుంది. ఆయనతో పాటు కల్సి కూర్చునే అవకాశం ఒక విద్యార్థి నేతగా నాకు 1978 లో వచ్చింది.. నా రాజకీయ ప్రస్థానం ఆయన సభతోనే ప్రారంభం అయింది." అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

వక్ఫ్ బోర్డు బిల్లుపై పార్లమెంటులో రాహుల్ గాంధీ వెన్నుచూపారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థతో ఆమె మాట్లాడారు. మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ చూయిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసి కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. ప్రియాంక గాంధీ అతి ముఖ్యమైన ఈ బిల్లు సమయంలో పార్లమెంటుకు హాజరు కాకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు.

భారతదేశంలోని కోట్లది మంది ప్రజలకు సంబంధించిన అంశంలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం ఏమిటి? అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల సమయంలోనే వీళ్లకు మైనారిటీలు గుర్తొస్తారా? అని నిలదీశారు. దేశంలోని మైనారిటీలను కాపాడుతామని ప్రగల్బాలు పలికే రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లుపై చర్చలో ఎందుకు మాట్లాడలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ, మైనారిటీల హక్కులను కాలరాసే వాక్ఫ్ చట్ట సవరణ బిల్లు పై ఎందుకు మాట్లాడలేదని అడిగారు.కాగా.. మోడీ సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వక్ఫ్ (సవరణ) బిల్లు-2025ను లోక్‌సభ, రాజ్యసభలు ఆమోదించాయి. లోక్‌సభలో బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 ఓట్లు వేశారు. అంతకుముందు మంగళవారం.. మధ్యాహ్నం 12 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల దాకా వాడీవేడీగా చర్చ కొనసాగింది. ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీయడానికి మోడీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విపక్షాలు మండిపడ్డాయి. ఈ సమావేశాలకు సోనియా గాంధీ దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరైనప్పటికీ ఈ బిల్లుపై ఏం మాట్లాడలేదు. ఈ అంశాన్ని తాజాగా ఎమ్మెల్సీ కవిత లేవనెత్తారు.

# కాంగ్రెస్ ఎంత చెప్పినా అవి మోడీ బియ్యమే

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దళితులను అవమానించే పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లాంటి గొప్ప దళిత నాయకులను అడుగడుగునా అవమానించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఇందిరా గాంధీ నేతృత్వంలో దళితుడు ప్రధాని అవతాడన్న పరిస్థితి ఏర్పడుతుందని భయపడి దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించారని బండి సంజయ్ ఆరోపించారు. "దళితులకు నిజంగా అండగా నిలిచే పార్టీ ఏదో ప్రజలు ఆలోచించాలి," అని పిలుపునిచ్చారు.

మోడీ బియ్యం విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ బియ్యం పంపిణీకి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజలకు అది సక్రమంగా అందించడంలో విఫలమవుతోందని వ్యాఖ్యానించారు. "మోడీ బియ్యం కోసం ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ పెళ్లికి వెళ్లి మంగళహారతులు పెట్టినట్టు వ్యవహరిస్తోంది," అంటూ ఎద్దేవా చేశారు.

# మార్చి 2026 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తాం..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దళలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో "లాల్ ఆతంక్" పట్టు నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటున్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు.

# అదే సరైన జడ్జిమెంట్

- నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం
- పిల్లలకు విషం పెట్టి చంపి తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది
- పిల్లలు చనిపోయారని చెప్తే.. నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

కొన్ని రోజుల క్రితం ముగ్గురు పిల్లలను కన్న తల్లే కర్కశంగా చంపిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అమీన్ పూర్ లో రజిత, చెన్నయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. వీరి సంసారంలో గెట్ టు గెదర్ పార్టీ చిచ్చుపెట్టింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్లిన రజిత టెన్త్ క్లాస్ లో తనతోపాటు చదువుకున్న శివతో పాత పరిచయానికి బీజం పడింది. ఇంకేముంది.. భర్త అంటే ఇష్టం లేని రజిత శివతో చనువు పెంచుకుంది. కొంత కాలం నుంచి అక్రమ సంబంధం కొనసాగుతోంది.

తన జీవితాన్ని శివతోనే గడపాలని నిర్ణయించుకున్న రజిత తనను పెళ్లి చేసుకోవాలని శివను కోరింది. అయితే పిల్లలను చంపేసి వస్తే పెళ్లి చేసుకుంటానని శివ రజితకు సలహా ఇచ్చాడు. తాను కోరుకున్న జీవితం దక్కాలంటే పిల్లలను భర్తను అడ్డుతొలగించుకోవాని నిర్ణయించుకుంది. ఓ రోజు రాత్రి పిల్లలకు ఊపిరాడకుండా చేసి చంపేసింది. ఆ తర్వాత తనకు కడుపునొప్పి వస్తుందని నాటకం ఆడింది. వెంటనే భర్త చెన్నయ్య ఆమెను హాస్పిటల్ కు తీసుకెళ్లాడు. పిల్లలు ఎలా చనిపోయారో తెలియక చెన్నయ్య కన్నీరు మున్నీరుగా విలపించాడు. అయితే మొదట చెన్నయ్య మీదనే అనుమానం వ్యక్తం చేశారు. కానీ పోలీసులు రంగంలోకి దిగి తమదైన స్టైల్లో విచారణ చేపట్టగా రజిత అసలు బాగోతం వెలుగులోకి వచ్చింది.

ప్రియుడు శివతో కలిసి జీవించేందుకు తానే పిల్లలను చంపినట్లు పోలీసుల విచారణలో తెలిపింది. దీంతో పోలీసులు రజితను, ప్రియుడు శివను అరెస్ట్ చేశారు. ఇదిలా ఉంటే భర్త చెన్నయ్య తన పిల్లల మృతిని జీర్ణించుకోలేకపోతున్నాడు. దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్నాడు. నన్ను చంపి నా పిల్లల్ని వదిలిపెట్టినా బాగుండేది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. చెన్నయ్య మాట్లాడుతూ.. నాకు నా భార్యకు 20 ఏళ్ల తేడా ఉంది.. నా భార్య నన్ను కొన్ని నెలలుగా మునగ చెట్టు ఎక్కించి భజన చేసింది.. నన్ను రెండో పెళ్లి చేసుకోవడానికి నా ఆస్తి ఆమె పేరు మీద రాస్తేనే చేసుకుంది..

శివకుమార్ ని కలిసిన తర్వాత నుంచి నా భార్య ప్రవర్తనలో మార్పు వచ్చింది.. పిల్లలకు విషం పెట్టి చంపి తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది.. పిల్లలు చనిపోయారని చెప్తే..నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు.. నా భార్య నన్ను క్షమించమని కోరితే మన్నించే ప్రసక్తే లేదు.. నా భార్యకు చావే శరణ్యం చంపేయండి లేదంటే మరణశిక్ష విధించండి.. నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం అంటూ చెన్నయ్య పోలీసులను కోరాడు.

# ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు మరో ముందడుగు




- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవకు సానుకూల ఫలితం
- వాయుసేన, పౌర విమానయాన సేవలకు పచ్చజెండా
- ప్రధాని, రక్షణమంత్రికి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాస్వరం):**

విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్‌లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో పౌర విమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు రాజ్‌నాథ్ సింగ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు. కీలకమైన ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతోపాటు..పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం లేఖలో చేశారు.

స్థానిక ప్రజలు, నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ కి 29 జనవరి, 2025 నాడు కిషన్‌రెడ్డి లేఖ రాశారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీనిపై రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ.. 4 ఏప్రిల్, 2025 (శుక్రవారం) కిషన్‌రెడ్డికి లేఖరాశారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను కిషన్‌రెడ్డి హృదయపూర్వకంగా స్వాగతించారు. ఇందుకుగానూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

ఈ నేపథ్యంలో కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉందన్నారు. దీంతో ఆదిలాబాద్‌తో పాటుగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలనుంచి.. విమానాశ్రయాన్ని తెరిపించే విషయంలో చొరవతీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోందని స్పష్టం చేశారు. దీనిపై తాను 7 జూలై, 2022 నాడు, 15 ఫిబ్రవరి, 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాసిట్లు చెప్పారు. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే ప్రస్తావించినా.. రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 6 అక్టోబర్, 2021 నాడు నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు గుర్తు చేశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన కరువైందని విమర్శించారు.

ఇటీవలే వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తిచేసి ఇస్తే.. ఇతర మౌలికసదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుందని కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుందని సంతోషం వ్యక్తం చేశారు. గతనెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను తాను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించిన సంగతి తెలిసిందే.



## కాళ్లకల్‌లో ఘనంగా జగ్జీవన్ జయంతి వేడుకలు

**మనోహరాబాద్, ఏప్రిల్ 5 (ప్రజా స్వరం ) :**

డా. బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను మండలంలోని కాళ్లకల్ గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కుండా మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం, అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దళిత పీడిత వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి చట్టాలను అమలు చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు, భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు, భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్ లో అమలు పరచడం కోసం కూడా బాబు జగ్జీవన్ రామ్ ముఖ్య పాత్ర పోషించారన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పెద్దింటి ధర్మేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వరగంటి మురళి , బీజేపీ నాయకులు పురం మహేష్, నత్తి మల్లేష్, భూబాధితుల సంగం అధ్యక్షులు మైలారం నరసింహ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు పూర్ణ స్వామి, కార్యదర్శి కర్రె నాగభూషణం, , పెద్దింటి చంద్రయ్య, కర్రె కుమార్, కర్రె మహేష్, మేడ్చల్ రామస్వామి, మైలారం మధు, కుంటేలి అరుణ్ ,బండ్ల బాబు, మురళి, కుమార్, మహేష్, రమేష్, ధర్మేష్, దానయ్య, చంద్రయ్య ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ నవమికి పటిష్ఠ బందోబస్తు

### జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్




**సంగారెడ్డి, ఏప్రిల్ 5 (ప్రజా స్వరం) :**

ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని జిల్లా ఎస్పీపరితోష్ పంకజ్ అన్నారు. నేడు శ్రీరామ నవమి కళ్యాణమహోత్సవాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ గారు వివరించారు. జహీరాబాద్, సదాశివపేట మరియు సంగారెడ్డి పట్టణాలలో శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను, శోభ యాత్ర జరిగే ప్రాంతాలను ఆయన పరిశీలించారు

## నేడు మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం



**దౌల్తాబాద్, ఏప్రిల్ 05(ప్రజా స్వరం) :**

మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం మీరు పాటు కోసం మండల వ్యాప్తంగా శ్రీరామ హనుమాన్ మందిరాలు ముస్తాబు చేయడం జరిగింది సీతారాముల కల్యాణాన్ని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ రాముని కళ్యాణాన్ని తిలకించే విధంగా నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు భద్రాచలం ఆలయ ఆవరణలో ఏ విధంగా అయితే రాములోని కళ్యాణం జరుగుతుందో అదే మాదిరిగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని శ్రీ హనుమాన్ దేవాలయం తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో రాముని కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరకు



**దౌల్తాబాద్, ఏప్రిల్ 05 (ప్రజాస్వరం) :**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని తిరుమల పూర్ మాజీ సర్పంచి యాదవ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గత కొద్ది రోజులుగా ఇద్దరికీ సర్జరీ కావడంతో వైద్య ఖర్చులు బిల్లులను తెలంగాణ ప్రభుత్వం మంజూరు. చేశారు నీరుడు విష్ణుకు 26,500,ఉపర్పల్లి కార్తిక్ 10,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశాం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్,గడ్డమీద సత్తయ్య,మాజీ ఉప సర్పంచ్ రాజనర్సు , దౌల్తాబాద్ మండల వికాలాంగుల అధ్యక్షులు శివంది నర్సింహులు ,భూపాల్ రెడ్డి,భాస్కర్ గడ్డమీది కుమార్, పడాల లచ్చయ్య ,మహేందర్,అంజయ్య,బిక్షపతి ,కరుణాకర్,సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం చూతము రారండి

### నేడు అభిజిత్ లగ్నంలో రాములోరి కళ్యాణం

### ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ

### ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు




**మెదక్, ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**

శ్రీ కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న 49వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవిఘ్నాలు చోటు చేసుకోకుండా, ఆలయానికి రక్షణగా ధ్వజ స్తంభం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదన్ చార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాతం భగవదారాధన, సేవాకాలం, బాలభోగం, నివేదన, మంగళ శాసనం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. అనంతరం అవిఘ్నాలు కలగకుండా ఉండడానికి సేనాధిపతి విఘనాశకుడు అయినా నా విశ్వక్ కేసర్ రచన చేశారు. కర్మణ పుణ్యావా వచన, కుంభ వాహన, మండల ఆరాధన, తోరణ ఆరాధన నిర్వహించారు. అనంతరం దీక్షకు అగ్ని మథనం గావించి అగ్ని ప్రతిష్టాపన జరిపించి హోమం కార్యక్రమం చేపట్టారు.

**ప్రత్యేక ఆహ్వానం..**

ముందుగా ప్రధాన ఆలయం నుంచి వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు మధ్య సమస్త రాజా లాంఛనాలతో చిరు కల్యాణ ఉత్సవ మూర్తులైన శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారిని ప్రధాన ఆలయం చుట్టూ ప్రదిక్షణ చేయించి ధ్వజస్తంభం వద్దకు తొడ్కొని వచ్చారు. యాగశాల నుంచి గడపటాన్ని ఆలయం చుట్టూ ముమ్మార్లు ప్రదిక్షణ జరిపించి, అర్చక పరిచారక వేద పండితులు తీసుకొని రాగా బ్రహ్మోత్సవ రక్షణ నిమిత్తం గరుడ లార్డ్ ను ఆహ్వానించి ఆరాధన చేశారు. గరుడ మహా సంకల్పం, మంగళాష్టకాలును అర్చకులు పఠించగా మంగళ వాయిద్యం ఘోష నడుమ గరుడ పటాన్ని పైకి ఎగురవేశారు. అనంతరం బలి హరణం కార్యక్రమాన్ని నిర్వహించారు సంతానం లేని వారికి అందజేశారు ఈ ముద్ద తీసుకున్న వారికి సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో ప్రసాదం స్వీకరించేందుకు మహిళలు ఆసక్తి చూపారు. సాయంత్రం దేవత్యోహ్వానము, భేరీ పూజ ఆరగింపు, తీర్థప్రసాద వితరణ తదిత కార్యక్రమాలు ఈ ఉత్సవమూర్తులు తో పాటు ఎనిమిది దిక్కుల బలిహరణం చేశారు.





**కన్నుల పండుగగా జరగనున్న కల్యాణం..**

మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధమైంది. రంగురంగుల పూలు, స్వాగత తోరణాలతో పెళ్లి వేడుకకు ముస్తాబైంది. ముత్యాల ముగ్గులు, తీరొక్క పూలతో అలంకరించిన పెళ్లి మండపం కల్యాణ క్రతువుకు సిద్ధమైంది. సిరి కల్యాణపు తిలకం, బుగ్గన చుక్క పాదాలకు పారాణితో వరుడు రామయ్య, కస్తూరి నామము, పూలజడ, బుగ్గన చుక్కతో వధువు సీతమ్మ తల్లి పెళ్లికి ముస్తాబయ్యారు. ఆదివారం ఉదయం 9 గం. తిరుకల్యాణ మహోత్సవంతో కల్యాణ క్రతువు ప్రారంభంకానుంది. 10 గంటల ఎదుర్కోలు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాములోరి పెండ్లి జరగనుంది. ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ వేడుకలకు సుమారు పదివేలకు పైగా



భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లను ఆలయ కమిటి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటి చైర్మన్ బండ నరేందర్, సభ్యులు బాల్ రాజ్, నందిని శ్రీనివాస్, బద్రినాథ్, దేవేందర్ రెడ్డి, సకిలం శ్రీను, మాధవరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రాములోరి బ్రహ్మోత్సవాలు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 5(ప్రజాస్వరం) :**

దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో ప్రతి సంవత్సరం జరుగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 03 నుండి 11 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 03న సుప్రభాత సేవ, భగవతారాధన, ఆరాధన, అధ్యయనోత్సవం, సేవాకాలము ఆరంభం. 4న సుప్రభాతం, భగవతారాధన, ప్రధానంద పారాయణం, పరమపదోత్సవం, అర్థగోష్టి, వాసుదేవ పురాణ్యాహ వాచనం, అఖండ దీపారాధన, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకరార్పణం, నాంది ఇడహ వాచనం, బ్రహ్మకలనస్మాపన, ఆరగింపు, అర్థ గోష్టి. 5న బాల భోగం, దేవతాహ్వానం, ద్వజారోహణం, అగ్ని ప్రరోష్ట హోమం, బలిహరణం, విష్ణు సహస్ర నామ పారాయణం, నిళ్ల శ్రమము. 6న స్వామి వారి అభిషేకం, ఎదుర్కోలు అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి సుభాష్ రెడ్డి తెలిపారు. అదే రోజు సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, నిత్య హోమం. 7న భగవణగిన నిత్య హోమం, బలిహరణం, పొన్నంగి సేవ. 8న విష్ణుం సంస్ర వారు పారాయణం, బేరి పూజ, నిత్య హోమం, హనుమంత సేవ. 9న గరుడ సేవ, విష్ణు సంస్రనామ పారాయణం, నిత్యహోమం, బలిహరణం. 10న భగవతారాధన, రథహోమం, రథోత్సవం, అట్ల గోవు. 11న శ్రీ పుష్పయాగం, ఉద్యాసనములు, సప్త వర్ణ ఏకాంత సేవ, తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతిఏటా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఇందుప్రియాల్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

**బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**- ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి గారి సుభాష్ రెడ్డి**



నేటి నుంచి 11వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. 6న జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ ఆశ కొనసాగించాలి

**దౌల్తాబాద్, ఏప్రిల్ 05(ప్రజాస్వరం) :**

అట్టడుగు వర్గం నుంచి దేశ ఉన్నత పదవి ఉప ప్రధాని వరకు ఎదిగిన నాయకులు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. శనివారం దౌల్తాబాద్ ,రాయపోల్ మండల కేంద్రాలలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన బీహార్ రాష్ట్రంలో అట్టడుగు దళిత వర్గంలో నిబద్ధతతో దేశ ఉన్నత పదవ అధిరోహించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామొల్ల స్వామి, గ్రామ అధ్యక్షులు తుడుం స్వామి, నాయకులు ప్రశాంత్, ఎల్లయ్య, ప్రకాష్, చంద్రం, నర్సింగ రావు, యాదగిరి, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**దౌల్తాబాద్‌లో...**

బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్

**దౌల్తాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**

వరంగల్లో జిల్లాల్లో ఎల్కతుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున తరలివెల్లి విజయవంతం చేయాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్ శ్రేణులకు పిలుపునిచ్చారు. .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని, నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బి ఆర్ ఎస్ కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రత్యేక రాష్ట్ర సాధనలో, తెలంగాణ అభివృద్ధి లో బి ఆర్ ఎస్ పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలు పండుగలా నిర్వహించాలని కోరారు.. బహిరంగ సభకు పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.. దౌల్తాబాద్ మండలం నుండి 25 వేల మందిని బహిరంగ సభకు తరలించడం జరుగుతుందన్నారు.. 27న బహిరంగ సభకు వెళ్లే ముందు అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి బయలు దేరడం జరుగుతుందన్నారు.కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ అన్నా రెడ్డి గారి వెంకటరెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తుమ్మ స్టీవెన్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్ మాజీ సర్పంచ్లు అప్పవారు శ్రీనివాస్ చిక్కుడు సత్యనారాయణ యాదవ రెడ్డి కొమ్మెర వెంకటరెడ్డి కలిలుద్దీన్ నాగరాజు గడ్డమీది లక్ష్మీనారాయణ గొడుగుపల్లి ఆంజనేయులు గొల్ల శేఖర్ పాటు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 48 ఏండ్లకు కలుసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**మేడ్చల్ , ఏప్రిల్ 5 ( ప్రజా స్వరం ) :**

మేడ్చల్ జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ 1976 77 సంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థులు 48 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలోని రాంరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురువులకు సన్మానం చేశారు 48 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషకమని పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు జ్ఞాపకాలను చెప్పుకొని చాలా సంతోషం వ్యక్తం చేశారు సాంస్కృత పాటలతో డ్యాన్సులతో అలరించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అప్పం గారి నరసింహరెడ్డి, పోచయ్య, రవికుమార్, మల్లేష్, గిరిజ, ఇందిరా కుమారిలు మాట్లాడుతూ 48సంవత్సరాల మేమంతా కలుసుకోవడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఆనాటి జ్ఞాపకాలు ఆనాటి గురువుల మర్యాదలు మాకు చెప్పినా విద్యాబుద్ధులు ఈరోజు మేము ఉన్నత స్థితిలో ఉంచామన్నారు. మాతోపాటు మాతో చదువుకున్న వారు అందరూ సంతోషంగా ఉన్నందుకు కోసం వ్యక్తం చేస్తున్నాము మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను ఈ కార్యక్రమంలో వీరేశం, రామచందర్ , రవీందర్ చారి , మంజుల, శ్రీశైలం గౌడ్ , లక్ష్మారెడ్డి , డివి నాగేందర్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు




# రూ.6 వేల కోసం మహిళ ప్రాణాలు తీశారు!

తీసుకున్న రూ.6 వేల అప్పు ఇవ్వడం లేదన్న ఆగ్రహంతో తోటి మహిళ హత్యకు పథకం

మరో వ్యక్తితో కలిసి హత్యకు పథకం వేసిన మహిళ

మహిళ మర్డర్ మిస్టరీని చేధించిన పోలీసులు

కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ నారాయణరెడ్డి

**తాండూరు, ఏప్రిల్ 5 (ప్రజాస్వరం) :**

అప్పుగా తీసుకున్న రూ. 6వేలు తిరిగి ఇవ్వడం లేదని ఓ మహిళను మరో వ్యక్తితో కలిసి హత్యకు పథకం వేసింది.. ఎలాగైనా యశోదను హత్య చేసి ఒంటిపై ఉన్న బంగారం, వెండి సొత్తును సొంతం చేసుకుంటే ఇచ్చిన అప్పుకు బదులుగా అధికంగా డబ్బులు వస్తాయని మరో వ్యక్తితో కలిసి దారుణానికి పాల్పడింది. చివరకు ఇద్దరు నిందితులను పోలీసులు జైలుకు తరలించారు. నాలుగు రోజుల క్రితం పెద్దేముల్ మండల కేంద్ర శివారులో మృతదేహంగా లభించిన మహిళ మర్డర్ మిస్టరీని పోలీసులు చేధించారు. వికారాబాద్ జిల్లా తాండూరు డీఎస్పీ కార్యాలయంలో శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్, ఎస్ఐలు శ్రీధర్ రెడ్డి, గిరిలతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన ఈర్లపల్లి యశోధ(35) పరిగి పట్టణంలో కూలీ పనులు చేస్తుండేంది. ఆమెకు పరిగి మండలం రాంరెడ్డిపల్లికి చెందిన పల్యా అనితతో పరిచయం ఉంది. అనితకు దోమ మండలం బోలా గోపాల్ అనే వ్యక్తితో వి వాహేతర సంబంధం ఉంది. అయితే అనిత వద్ద యశోధ కొంతకాలం క్రితం రూ. 6వేలు అప్పుగా తీసుకుంది. అనిత ఎప్పుడు అడిగినా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని కక్ష పెంచుకుంది. దీంతో ఎలాగైనా యశోధను హత్య చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారం, వెండి ఆభరణాలను దక్కించుకునేందుకు పథకం వేసింది. యశోధను హత్య చే ఎందుకు ప్రియుడు గోపాల్ సాయం కోరింది. ఇందుకు అనిత తనతో ఉంటేనే హత్యకు సాయం చేస్తానని గోపాల్ తెలిపాడు. ఈ క్రమంలో ఈనెల 1వ తేదిన గోపాల్ యశోధకు ఫోన్ చేసి అనితకు ఇవ్వాల్సిన రూ 6 వేల డబ్బు విషయం గురించి మాట్లాడుదామని.. పరిగి బస్టాండ్ వద్దకు రప్పించాడు. అక్కడి నుంచి గోపాల్, అనిత, యశోధలు బైకుపై వికారాబాద్ వైపు వచ్చారు. మార్గ మధ్యలో మద్యం సేవించారు. అనంతరం ముగ్గురు అదే బైకుపై పెద్దేముల్ మండలం వైపు వచ్చారు. మార్గ మధ్యలో ధారూర్ వద్ద పెట్రోల్ బంకులో ఓ బాటిల్లో పెట్రోల్ వెంట తీసుకవచ్చారు. పెద్దేముల్ మండలం కోట్ పల్లి మార్గంలోని కాల్వ వద్దకు తీసుకువెళ్లి తమతో పాటు వచ్చిన యశోధను ఆమె చీరతో గొంతు నులిమి హత్య చేశారు. చనిపోయిందని నిర్ధారించుకున్న తరువాత ముఖం, ఛాతిపై పెట్రోల్ పోసి నిప్పటించారు. అంతకుముందు యశోధ మెడలో బంగారు నల్లపూసలు, బంగారు ముక్కు పుడకలు, వెండి కాళ్ల కడియాలు, సెల్ ఫోన్ తీసుకున్నారు. అనంతరం ఆక్కడి నుంచి బైకు పై పరారయ్యారు. మహిళ హత్య మిస్టరీని మిస్టరీ క్రమంలో యశోధ మృతదేహాన్ని పోలీసులు సోషల్ మీడియాలో వైరల్ చేయగా మృతురాలి కుమారుడు అశోక్ గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. వారి ద్వారా అనుమానం ఉన్న నిందితులపై నిఘా ఉంచారు. శనివారం నిందితులు గోపాల్, అనితలు మృతురాలి నుంచి తీసుకున్న బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వెళుతుండగా అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా చేసిన నేరాన్ని అంగీకరించినట్లు ఎస్పీ నారాయణ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు వారి వద్ద నుంచి బంగారు నల్లపూసల దండ, బంగారు ముక్కు పుడకలు, వెండి కాళ్ల కడియాలు, సెల్ ఫోన్, బైకులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు వివరించారు. ఈ కేసులో మిస్టరీ చేదించడంలో తీవ్రంగా కృషిచేసిన రూరల్ సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్ఐఐ శ్రీధర్ రెడ్డి, యాలాల ఎస్ఐ గిరి, ఏఎస్ఐ బక్కన్న, హెడ్ కానిస్టేబుల్ రమేష్, క్రైం వింగ్ స్టాఫ్ దస్తప్ప, ప్రతాప్ సింగ్, నర్సింహా, మున్నయ్య, జయంత్, మాసయ్య, రఫీక్, అశోక్ లను ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు.





## ఘనంగా జగ్జీవన్ జయంతి వేడుకలు



**ఘట్ కేసర్ / బోడుప్పల్ , ఏప్రిల్ 5 ( ప్రజా స్వరం ) :**

మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి , పార్టీ సెక్రటరీ మీసాల కృష్ణ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్. కే రాంచేందర్ రెడ్డి.బి శ్రీధర్ గౌడ్. కే నర్సిహా. వై శ్రీ హరి గౌడ్ సురేష్. ఉప్పరి విజయ్. చినింగళ్ల వినయ్ చంటిశ్రీనూ నర్సింగ్ నాయక్ హాలీమ్ శ్రీనివాస్ సంతోష్ నాగేష్ గౌడ్ హాల్లీ పెద్ద ఎత్తున నాయకులు యువకులు పాల్గొన్నారు

## మాస్టర్ మైండ్ విద్యార్థులకు ఎక్స్ ఫ్లోరా అవార్డ్స్




**మెదక్, ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**

హైదరాబాద్ రవీంద్ర భారతిలో శుక్రవారం నిర్వహించిన ఎక్స్ ఫ్లోర్ అవార్డ్స్ కార్యక్రమంలో మెదక్ పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జెడి లక్ష్మీనారాయణ, ది మాస్టర్ మైండ్స్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ రాజు సంగాని, కల్నల్ శ్రీనివాస రావు, ప్రొఫెసర్ విశ్వం చేతుల మీదుగా విద్యార్థులు నందా కిషోర్, రాగవర్షిని, సాద్విత, రుద్రన్ గౌడ్, సాత్విక్ యాదవ్, తన్వీర్, అక్షిత్ అవార్డును అందుకున్నారు.

## జగ్జీవన్ కృషి స్ఫూర్తిదాయకం



### ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్, ఏప్రిల్ 5 (ప్రజా స్వరం) :**

ప్రముఖ సామాజిక నాయకుడు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి శనివారం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు భారత రాజకీయాల్లోనే కాదు, సామాజిక ఉద్యమాల్లోనూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన నేత. న్యాయం, సమానత్వం, హక్కుల కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకం. ఆయన జీవితం మనందరికీ మార్గదర్శకం. తాను అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నా, ఆశయాన్ని వీడకుండా ప్రజల కోసం సేవ చేశారని వెల్లడించారు. ప్రస్తుతం యువత తమ వ్యక్తిగత అభివృద్ధితో పాటు సామాజిక సమాజ నిర్మాణంలో కూడా భాగస్వాములవ్వాలి అని కోరారు.

# కుల వివక్షతను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

### వికారాబాద్ జిల్లాలో ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి

### నివాళులు అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, ఏప్రిల్ 5 (ప్రజాస్వరం) :**

చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం వికారాబాద్ పట్టణంలోని బిజేఆర్ చౌరస్తాలో గడ్డం ప్రసాద్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు న్నారు . స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారని తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యాల కొరతకు పరిష్కారం చూపారని ఆయన అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ సూచించిన అన్ని వర్గాలకు సమ న్యాయం అనే మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నది. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందుతున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడి గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణి ఇవన్ని కూడా అన్ని వర్గాలకు సమంగా అందుతున్నాయన్నారు. అదేవిధంగా మార్చి నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలకు 42 శాతం వరకు రిజర్వేషన్లను పెంచాలని, అదేవిధంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని తద్వారా తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ రెండు నిర్ణయాల ద్వారా సమాజంలో మెజారిటీగా ఉన్న దళితులు, వెనుకబడిన తరగతుల వర్గాల వారు రాజకీయంగా విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందుతారని, రెండు బిల్లులు నేను సభాపతిగా ఉండగా జరగడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేటి యువతరానికి మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువత లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జయంతి ఉత్సవాల అధ్యక్ష , కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, జిల్లా అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.









## ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంల జిల్లా స్థాయి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**వికారాబాద్ ఏప్రిల్ 5 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా ప్రాథమిక స్థాయి పాఠశాలల ప్రధానోపాధ్యాయుల (పి ఎస్ హెచ్ ఎం) (ఎల్ ఎఫ్ ఎల్) కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లాలోని ఎస్జిటి ప్రధానోపాధ్యాయులు జిల్లాస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రామాంజనేయులు, ముఖ్య సలహాదారులుగా వెంకటయ్య, అధ్యక్షులుగా తుప్పలి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్, మహిళా అధ్యక్షులుగా లక్ష్మి, మహిళా కార్యదర్శి లీలావతి, కోశాధికారిగా మంజు శ్రీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్ రాజ్,రాములు, శంకర్, ప్రవీణ్, బాబ్యై, రత్నం, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, చంద్రయ్య, ఉస్మాన్ అలీ, నర్సింలు, శివప్ప, అంజిలప్ప, తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లపోచంపల్లి లో ఘనంగా బాబూ జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

**మేడ్చల్ ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**

మండలం లోని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుండ భానుచందర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కుండా భానుచందర్ మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం, అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దళిత పీడిత వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి చట్టాలను అమలు చేసిన గొప్ప నాయకుడు అని భానుచందర్ కొనియాడారు, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు, భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్లో అమలు పరచడం కోసం కూడా బాబు జగ్జీవన్ రామ్ ముఖ్య పాత్ర పోషించారన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున్, హేమంత్ రెడ్డి,బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెపల్లి సుధాకర్, మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు కిషన్,నాగరాజ్, బి ఆర్ ఎస్ నాయకులు సంజీవ గౌడ్, కృష్ణ రెడ్డి, నరహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు నర్సింగ్ రావు, డప్పు మహేష్, ముక్కిడిగాళ్ల మహేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బాబూ జగ్జీవన్ జయంతి



**మెదక్, ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**

భారత మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం బాబూ జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని నేతలు కొనియాడారుని ఆయన గుర్తుచేశారు. భారతదేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని అభివర్ణించారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, కాంగ్రెస్ నాయకులు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, రాగి అశోక్, గోదల సాయి, దాయర రవి, దేవుల, రమేశ్, నాగరాజు, ప్రవీణ్, ఎస్.డి. క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తూప్రాన్, ఏప్రిల్ 05, ప్రజాస్వరం :**

మెదక్ జిల్లా తూప్రాన్ లో బాబు జాగ్జీవన్ రాం జయంతి వేడుకలను స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు.పట్టణం లో ఉన్న బస్ స్టాండ్ ఆవరణం లో ఉన్న జాగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల లు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశానికి ఆయన చేసిన సేవలను గురించి కొనియాడారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మెన్ రవీందర్ గౌడ్,కౌన్సిలర్ మామిడి వెంకటేశం ,నాయకులు సత్య లింగం, లక్ష్మణ్, అశోక్, నర్సింలు, నర్సింగరావు, ఎస్ఐ శివానందం తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ వ్యక్తి కాదు సామాజిక శక్తి

### పట్నం మహేందర్ రెడ్డి

**తాండూర్ , ఏప్రిల్ 5 (ప్రజాస్వరం) :**



జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా తాండూర్ లోని క్యాంపు కార్యాలయంలో అలాగే రైల్వే స్టేషన్ పరిసరాల్లోని జగ్జీవన్ రామ్ భవన్లో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రజా సంఘాల నేతలు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ లో గతంలో మంజూరు చేసిన భవనం ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న నేపథ్యంలో అవసరమైన నిధులను మంజూరు చేస్తామన్నారు. తక్షణంగా రూ. 10 లక్షలు అందించి దశలవారీగా భవన నిర్మాణం పూర్తి కోసం అవసరమైనన్ని ఎన్ని నిధులైన అందిస్తామని వెల్లడించారు. అతి చిన్న వయసులో ఎమ్మెల్సీగా, జీవించి ఉన్నంతకాలం 40 ఏళ్ళ తరబడిగా ఎంపీగా కార్మిక, కమ్యూనికేషన్ శాఖ లతోపాటు రక్షణ శాఖ కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన ,భారత ఉప ప్రధానిగా జాతికి మరువలేని సేవలందించారని గుర్తు చేశారు. ప్రధాని ఇందిరా గాంధీ నేతృత్వంలో కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఆధునీకరణకు బాటలు వేస్తూ సంస్కరణలకు పునాది వేశారన్నారు. స్వతంత్ర సమర యోధుడిగా, రాజ్యాంగ నిర్మాతగా జగ్జీవన్ రామ్ వ్యక్తి కాదు సామాజిక శక్తి తెలిపారు. జగ్జీవన్ రామ్, అంబేద్కర్ లాంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచి జాతి పునర్నిర్మాణం కోసం అంకితం చెప్పారు. సామాజిక చైతన్యం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన వంతు సహకారం అందిస్తానని మహేందర్ రెడ్డి వెల్లడించారు. టిపిసిసి ప్రచార సమన్వయకర్త సీనియర్ నాయకుడు కర్ణం పురుషోత్తం రావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ తో విద్యార్థి దశలో తాము అడుగులు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో నడుద్దాం అని అన్నారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పరిమళ రవీందర్, అబ్దుల్ కవి, ఎమ్మార్పీఎస్ నేతలు ఆనంద్ , అంజిలప్ప, ఆశప్ప, సిఐటియు నాయకుడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ యాలేటి శ్రీనివాస్, యువ నాయకులు కేశవులు, భగవాన్, బిర్కుటు, రఘు, శివానంద్ మడ పతి, లేబర్ సెల్ తాండూర్ కన్వీనర్ ఆయుఖాన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కుక్క కాటుకు బలవుతున్న ప్రజలు

### ఆస్పత్రి పాలైన బాధితులు

### నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**మేడ్చల్ ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**



కుక్క కాటుకు బలవుతున్న బాధితుల సంఖ్య రోజు రోజు కు పెరిగి పోతుంది. దీంతో ప్రజలు భయ బ్రాతులకు గురవుతున్నారు. మేడ్చల్ జిల్లాలో ఈ మధ్య కాలంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కనిపిస్తే చాలు వెంటబడి తరుముతున్నాయి. మేడ్చల్ జిల్లా గౌడవెల్లి లో ఒకేరోజు లోనే నలుగురిపై మేడ్చల్ లో ఒకరిపై దాడి చేసి గాయపరిచాయి అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చిన్న పెద్ద అంటూ తేడా లేకుండా మనుషులు కనిపిస్తే చాలు వారిపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. కుక్కల దాడిలో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కుక్కల దాడుల విషయంలో హైకోర్టు జోక్యం చేసుకొని ఆగ్రహం వ్యక్తం చేసిన కూడా పట్టనట్లుగా ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**గుంపులు గుంపులుగా కుక్కలు...**

ప్రతి వీధిలో కుక్కలు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. రోడ్లపై తిరుగుతూ హల్ చల్ చేస్తున్నాయి. అటువైపు వెళ్లిన పెద్దలు చిన్నారులపై దాడులకు పాల్పడుతూ వెంటపడి తరుముతున్నాయి. ముఖ్యంగా తెల్లవారుజామున వాకింగ్ కు వెళ్లే వారు కుక్కల వల్ల జంకుతున్నారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. రాత్రి వేళలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఎటువైపు నుంచి ఏ కుక్క వచ్చి మీద పడుతుందో నన్న భయంతో ప్రజలు వణికిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కలను పట్టుకొని షెల్టర్ హోములకు తరలించి కుక్కల భారీ నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



## అత్వెల్లిలో జగ్జీవన్ జయంతి వేడుకలు

**మేడ్చల్ ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**

మేడ్చల్ మండలం అత్వెల్లి లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవచైతన్య సంఘం అధ్యక్షుడు దర్శనాల సాయిలు, బీజేపీ నాయకులు జాకట ప్రేమ్ దాస్, జాకట బాబు రాజు (జెబీఆర్), టీచర్ జాకట ప్రేమ్ కుమార్ సంఘం నాయకులు దర్శనాల కృష్ణ, గడ్డం బాబు, గడ్డం నర్సింగ్ రావు, వెంకట్రావు, ఎర్రోళ్ల దయానంద్,అశోక్,ప్రవీణ్ కుమార్,దుందిగల్లా సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## రాజ బొల్లారం తండాలో చలివేంద్రం ప్రారంభం

**మేడ్చల్ ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**

మండలం లోని రాజ్ బొల్లారం తండాలో మాలోత్ అంకిత రవి నాయక్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు మీ. మాలోత్ రవి నాయక్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ శ్రీ శ్రీ చైత్రగిరి వెంకటేశ్వర స్వామి కమాన్ దగ్గర మజీద్ పూర్ నుండి మేడ్చల్ వెళ్లే వాహనదారులకు పాదచాయిలకు వెంకటేశ్వర స్వామి టెంపుల్ కి వెళ్లి ప్రతి వాహనదారులకు ఉపయోగ పడేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలోత్ పాండు నాయక్ మాలోత్ రాజు నాయక్ మాలోత్ రవి నాయక్ మాలోత్ పాండు నాయక్ కాట్రోత్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో జగ్జీవన్ జయంతి వేడుకలు



**మేడ్చల్ ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**

మేడ్చల్ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంద్భంగా మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ భారత తొలి ఉప ప్రధానిగా స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ ఉద్యమ నాయకుడని కొనియాడారు. వ్యవసాయ రంగంలో హరిత విప్లవం తీసుకువచ్చి ఆహార ధాన్యాల కొరతను అధిగమించిన మహనీయుడని పేర్కొన్నారుఇండో పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ విముక్తి 1952 నుండి 1986 వరకు సుదీర్ఘకాలం పార్లమెంట్ సభ్యునిగా సేవలందించిన మహనీయుడని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ మాజీ ఉపసర్పంచ్ మర్రి నరసింహారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్దండ పురం సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ కౌడి మహేష్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి దుర్గం వెంకటేష్ పానుగంటి బాలకృష్ణ రామకృష్ణ రాజశేఖర్ రెడ్డి రాజు చిట్టి నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచేలా మహనీయుల జయంతులు, వర్ధంతిలు

### కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ఏప్రిల్ 05 (ప్రజా స్వరం) :**



జిల్లా ప్రజలకు బాబూ జగ్జీవన్ రాం 118 జయంతి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో వెల్కమ్ బోర్డు దగ్గర. బాబూ జగ్జీవన్ రాం 118 జయంతి కార్యక్రమంలో వివిధ దళిత సంఘ నాయకులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చరిత్రలో చిరకాలం నిలిచే మహనీయుల జయంతులు, వర్ధంతిలు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రాం నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని అట్టడుగు వర్గాల నుంచి ప్రధానమంత్రి ఉన్నత స్థానంలో దేశానికి సేవ చేసిన మహనీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి దేశానికి సేవ చేస్తూనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎలకట్ట లేనిదని కొనియాడారు.

**జీవిత చరిత్ర అవగతం చేసుకోవాలి**

**- గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి**

లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతనం కృషి చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రాం అని వారి జీవిత చరిత్ర అవగతం చేసుకోవాలని, అతి చిన్న వయసులోనే తండ్రిని పోగొట్టుకుని తల్లి పాలనలో సేవా భావంతో దళితులపై వివక్ష సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలుస్తారన్నారు వివిధ హోదాలలో. సేవలందించి. దళిత ప్రజా శ్రేయస్సు కోసం పోరాటం చేసిన మహనీయుడు జగ్జీవన్ రాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి శశికళ, వివిధ దళిత సంఘం, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ఎదుగుదలపై జాగ్రత్త తీసుకోవాలి

**దౌల్తాబాద్, ఏప్రిల్05 (ప్రజాస్వరం) :**

పిల్లల మానసిక ఎదుగుదల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని రిలయన్స్ ఫౌండేషన్ దుబ్బాక బ్లాక్ కోఆర్డినేటర్ భాస్కర్ అన్నారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పిల్లల ఎదుగుదల గురించి తల్లిదండ్రులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు మెదడు అభివృద్ధి జరుగుతుందని ఈ వయసులో పిల్లలు ఇష్టపడి నేర్చుకునే విధంగా అంగన్వాడీలో ఆటపాటలు నేర్పించాలన్నారు. పిల్లలకు చరవాణి (సెల్ ఫోన్) లకు దూరంగా ఉంచాలని శారీరకంగా దృఢంగా ఉండడానికి ఆటలాడించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడి పాఠశాల ద్వారా చిన్నారులకు పౌష్టిక హారపదార్థాలను ఉచితంగా అందజేయడం జరుగుతుంది వాటిపట్ల ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా భోజనం చేయాలని ఆయన అన్నారు పాఠశాలలో చిన్నారులను తూకం వేయడం జరుగుతుంది బరువు తక్కువ ఉన్నట్లయితే బరువు పెరిగే విధంగా ఆహార పదార్థాలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు చిన్నపిల్లలు బాల్యంలో అనారోగ్య సమస్యలు ఎదురైతే వారి జీవితకాలం పూర్తిగా వారి ఎదుగుదల తగ్గిపోతుందన్నారు. వయసుకు తగ్గ బరువు లేని పక్షంలో వెంటనే వైద్యులను సాంప్రదించి ఎదుగుదలకు సంబంధించిన ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు ప్రతిభ, ఆయా లక్ష్మి ,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 31ఏళ్ల ఏజ్ గ్యాప్ విషయమే కాదు..!

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ తాజాగా 'సికిందర్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక హీరోయిన్‌గా నటించింది. అయితే ఈ సినిమా రిలీజ్ అయినప్పటి నుంచి వీరిద్దరి మధ్య ఉన్న 31ఏళ్ల ఏజ్ గ్యాప్ అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై చాలా మంది రకరకాలుగా మాట్లాడారు. సోషల్ మీడియాలో సైతం ఈ అంశంపై హల్‌చల్ చేసింది. కాగా తాజాగా దీనిపై 'గదర్ 2' నటి అమీషా పటేల్ స్పందించారు. అసలు సినిమాల్లో నటీనటుల మధ్య 31ఏళ్ల ఏజ్ గ్యాప్ అనేది మ్యాటరే కాదన్నారు. సినిమాల్లో తనకంటే వయసులో చాలా పెద్ద హీరోల సరసన నటిస్తున్న హీరోయిన్లు చాలా మంది ఉన్నారని, ఇది ప్రతి ఇండస్ట్రీలో జరుగుతున్నదేనని చెప్పారు.

"నేను కూడా నాకంటే వయసులో చాలా పెద్ద హీరోలతో కలిసి వర్క్ చేశాను. 'గదర్ 2'లో సన్నీదేవోల్‌తో కలిసి నటించాను. ఆయనకు, నాకు మధ్య 20 ఏళ్ల వ్యత్యాసం ఉంది. కానీ, మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు నచ్చింది. ఆ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అలానే సల్మాన్, రష్మికల జోడిని కూడా ఆడియన్స్ ఆదరిస్తున్నారు. నాకూ 'సికందర్' నచ్చింది. మంచి విజయాన్ని సొంతం చేసుకుంటోంది. కారణం లేకుండా ఏ సినిమా విజయం సాధించదు. ఆ సినిమాలో కంటెంట్ ఉంది" అని తెలిపారు.

అయితే ఏజ్ గ్యాప్ విషయంపై సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో సల్మాన్ ఖాన్ కూడా స్పందించాడు. "హీరోయిన్‌కు గానీ, ఆమె తండ్రికి గానీ లేని సమస్య మీకెందుకు? రష్మికకు పెళ్లై పాప పుడితే ఆమె కూడా బిగ్ స్టార్ అవుతుంది. కలిసి నటిస్తాం. అప్పుడు కూడా.. తల్లిగా రష్మిక అనుమతి తప్పనిసరిగా తీసుకుంటా" అని సమాధానమిచ్చారు.

# దేవర2 మొదలయింది..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమా "దేవర". శివ కొరటాల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమాకి సీక్వెల్ గా "దేవర 2" కూడా రాబోతుంది. ప్రస్తుతం ఎన్టీఆర్ "వార్" సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఆ సినిమా షూటింగ్ మరో రెండు నెలల్లో పూర్తి కాబోతుంది. ఎన్టీఆర్ ఆ తరువాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ సినిమా చేస్తాడు. ఈ క్రమంలోనే "దేవర 2" సినిమా షూటింగ్ కూడా ఒకేసారి చేయాలి అని ఎన్టీఆర్ ప్లాన్ చేస్తున్నాడు. ఈ క్రమంలో కొరటాల శివ కూడా సినిమాకి సంబందించిన పనులు ఇప్పటికే ప్రారంభించాడు. "దేవర 2" సినిమా షూటింగ్ కోసం కోసం ఉత్తర కన్నడలోని కుంటాలో భారీ సెట్లు నిర్మిస్తున్నారు. అక్కడే కీలకమైన సన్నివేశాలను డైరెక్టర్ చిత్రకరించబోతునట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ సెట్స్ లో ఎన్టీఆర్ జూన్ లో అడుగుపెట్టనున్నారు అని తెలుస్తోంది.



# ధనుష్ 'ఇడ్లీ కడై' వచ్చేది అప్పుడే..!



తమిళ స్టార్ 'ధనుష్' ఎప్పటికప్పుడు వినూత్న కథలతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతుంటాడు. తాజాగా 'ఇడ్లీ కడై' అంటే ఇండ్లీ కొట్టు అని అర్థం. ఈ టైటిల్‌తో తన కొత్త సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఇందులో నిత్యామీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ డేట్ కూడా ఫిక్స్ చేశారు. ధనుష్ 'ఇడ్లీ కడై' ఏప్రిల్ 10న తెరుచుకుంటుందని ప్రకటించారు. కానీ కొన్ని కారణాలతో ఈ సినిమా విడుదల వాయిదా పడింది. దీంతో ధనుష్ ఫ్యాన్స్ నిరాశ చెందారు. అయితే తాజాగా వారికి ఫుల్ జోష్ ఇచ్చే న్యూస్ చెప్పాడు ధనుష్. 'ఇడ్లీ కడా' కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశాడు. తన సినిమా దేశవ్యాప్తంగా అక్టోబర్ 1న విడుదలవుతుందని ప్రకటించాడు. ప్రస్తుతం దీని చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అరుణ్ విజయ్, ప్రకాశ్ రాజ్, షాలినీ పాండే కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా వాయిదా పడనుందంటూ వార్తలు రాగా నిర్మాత వాటిని ఖండించారు. అనుకున్న సమయానికే దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని తెలిపారు. కానీ, షూటింగ్ ఆలస్యం కావడంతో దీన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

# కూలీ, వార్-2 మధ్య బాక్సాఫీస్ ఫైట్.. గెలుపెవరిదో..!

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం "కూలీ" సినిమాలో నటించాడు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా పాన్ ఇండియన్ భాషల్లో విడుదల కానుంది. అనిరుధ్ సంగీతం అందించిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి భారీ అప్డేట్ బయటికి వచ్చింది. ఈ సినిమా రిలీజ్ తేదిని చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా ఆగస్ట్ 14న థియేటర్లలో విడుదల కానుంది ప్రకటించారు. దీనికి సంబంధించిన అధికారక పోస్టర్ ను రిలీజ్ చేసారు. ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున, అలాగే బాలీవుడ్ హీరో ఆమిర్ ఖాన్ కీలక పాత్రల్లో నటించారు.

అయితే అదే రోజు టాలీవుడ్ స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటించిన "వార్ 2" సినిమా కూడా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతుంది. ఈ క్రమంలో రెండు సినిమాలుపై భారీ అంచనాలు ఉన్నాయి. ఒకే రోజు ఈ రెండు సినిమాలు విడుదల కావడంతో బాక్సాఫీస్ విధ్వంసమే అని ఫ్యాన్స్ అంటున్నారు. మరి పోటీలో ఎవరు గెలుస్తురో చూడాలంటే వెయిట్ చేయాల్సిందే.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999